# ఆదర్శ జీవనానికి శ్రీరాముడు ప్రేరణ: మంత్రి వాసంశెట్టి సుభాష్

**అమరావతి/రామచంద్రపురం ,పెన్ పవర్,మార్చి 26:**శ్రీ రామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, శ్రీరాముడు సత్యం, ధర్మం, న్యాయం, కర్తవ్యనిష్ఠ, ఆదర్శ నాయకత్వానికి ప్రతీకగా నిలిచిన మహనీయుడని పేర్కొన్నారు.

శ్రీరాముని జీవితం మనిషి ఎలా ఉండాలో చూపించే ఆదర్శమూర్తి జీవితమని, కుటుంబ విలువలు, మాట నిలబెట్టుకోవడం, పెద్దల పట్ల గౌరవం, సమాజం పట్ల బాధ్యత, నీతి, నిజాయితీ వంటి గొప్ప లక్షణాలు ప్రతి ఒక్కరూ ఆచరించాల్సినవని మంత్రి సుభాష్ తెలిపారు. శ్రీరాముని ఆదర్శాలను జీవితంలో ఆచరిస్తే సమాజంలో శాంతి, సామరస్యాలు, సౌభ్రాతృత్వం నెలకొంటాయని అన్నారు. ఈ పవిత్ర పర్వదినం ప్రతి ఇంట ఆనందం, ఐశ్వర్యం,ఆరోగ్యం,సంతోషాలు నింపాలని,రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆకాంక్షించారు.




పెన్ పవర్
కాకినాడ
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా




## మామిడి నరసింహామూర్తి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పర్వత ప్రసాద్ పరామర్శ

కిర్లంపూడి/ప్రత్తిపాడు,పెన్ పవర్, మార్చి 26:కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి గ్రామంలో మామిడి నరసింహామూర్తి కుటుంబానికి ప్రత్తిపాడు మాజీ ఎమ్మెల్యే పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్ గురువారం పరామర్శించారు. నరసింహామూర్తి చిన్నాన్న పెద్ద సూర్యారావు ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న పూర్ణచంద్రప్రసాద్ మామిడి నరసింహామూర్తి,మామిడి గనిరాజు,సీతారామ్,శివ కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి తీవ్ర ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసారు.

# అల్లిపూడి కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాన్ని పరిశీలించిన -జిల్లా కలెక్టర్ షణ్మోహన్





**కాకినాడ/కోటనందూరు, పెన్ పవర్, మార్చి 26:**కోటనందూరు మండలం అల్లిపూడిలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాన్ని గురువారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యాలయం ఆవరణంలోని పరిసరాలు, మరుగుదొడ్లు, తాగునీరు, భోజనం తదితర వసతులను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులతో మాట్లాడి వసతి గృహంలో అందుతున్న సదుపాయాలపై సమాచారాన్ని తెలుసుకున్నారు. అనంతరం భీమవరపు కోటలోని బీసీ బాలుర వసతి గృహాన్ని కూడా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అక్కడి మరుగుదొడ్లు, వసతి గదులు, పారిశుద్ధ్యం, తాగునీటి సదుపాయం, భవనం లీకేజీలు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ సంక్షేమ వసతి గృహాల అభివృద్ధికి, మౌలిక సదుపాయాల మెరుగుదలకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన, నాణ్యమైన భోజనం మరియు అల్పాహారాలు అందించాలని అధికారులకు ఆదేశించారు. విద్యార్థులు ప్రస్తావించిన సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## హోం, విప్పత్తుల శాఖ మాత్యులు వంగలపూడి.అనిత నుకలిసిన టిడిపి నాయకులు

**అంబాజీపేట, పెన్ పవర్, మార్చి 26:**నవ్యంధ్రప్రదేశ్ రాష్ట్ర హోం, విప్పత్తుల శాఖ మాత్యులు వంగలపూడి.అనితమ్మ పుట్టినరోజు సందర్బంగా విజయవాడ వారి క్యాంపు ఆఫీస్ లో హోం మంత్రి ని కలిసి మంత్రి చిత్రపటం అందజేసి శాలువతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ కార్యనిర్వాహన నిర్వహణ కార్యదర్శి పెదపూడి.శ్రీనివాస్, టీడీపి యువ నాయకుడు మంద.రాజేష్ కాట్రేనికోన టీడీపి యువ నాయకుడు చెల్లూరి సుభాష్ లు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## రైతుల జీవనోపాధి పాడి అభివృద్ధికి ప్రభుత్వం కృషి



– ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ

**అంబాజీపేట, పెన్ పవర్, మార్చి 26:**పశుసంవర్ధక రంగం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక లాంటిది. రైతుల జీవనోపాధికి పాడి రైతులకు అండగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని పి. గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. మండలం పరిధిలోని ముక్కామల గ్రామం పశువుల ఆసుపత్రి వద్ద అంబాజీపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ
పశుసంవర్ధక రంగం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక లాంటిదని రైతుల జీవనోపాధికి పశు వుల ఆరోగ్యం అత్యంత ముఖ్యమైనదని ఈ శిబిరం ద్వారా పశువులకు ఉచిత వైద్య సేవలు, టీకాలు, నివారణ మందులు అందించడం జరుగుతుందని రైతులకు ఎంతో ప్రయోజన కరమన్నారు.


కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తోంది. ప్రభుత్వం ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ చిట్టూరి శ్రీ నివాస్, ఎం.పిపి దొమ్మేటి వెంకటేశ్వర రావు, పి.గన్నవరం టిడిపి కోకన్వీనర్ దాసరి వివి సత్యనారాయణ, ఏ.ఎం.సి వైస్ చైర్మన్ కొర్లపాటి డిల్లీ, మైపాల తాతాజి, బండారు మల్లి, దొమ్మేటి సాయికృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు మట్టపర్తి సోమేశ్వరరావు, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న చిన్నబాబు.

**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 26;**ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు జన్మదిన వేడుకలు విజయవాడలోని ఆయన నివాసంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, వెంకటేశ్వర సంస్థల అధినేత ఈదర చిన్నబాబు పాల్గొని అచ్చెన్నాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో ఘనంగా సన్మానించారు అనంతరం కేక్ తినిపించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులు అధిరోహించాలని ఈ సందర్భంగా చిన్నబాబు ఆకాంక్షించారు.



# మృత్యకారులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి.

-ఉపాధికి వాహనాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

**కిర్లంపూడి/ప్రత్తిపాడు,పెన్ పవర్, మార్చి 26**: మత్స్యకారులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరపుల సత్యప్రభ రాజా అన్నారు. మత్స్యకారుల ఉపాధిని మెరుగుపరచడానికి వారి ఆదాయాన్ని పెంచడానికి ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీపై రెండు చక్రాలు,మూడు చక్రాల వాహనాలను రాష్ట్ర మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఇవ్వడం జరుగుతుందని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా అన్నారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎస్సీ,ఎస్టీ మహిళా మత్స్యకారులకు చేపలు అమ్ముకుని జీవనం సాగించడానికి 60 శాతం రాయితీతోను,బీసీ, ఓసీ మత్స్యకారులకు 40 శాతం రాయితీతోను ద్విచక్ర, త్రిచక్ర వాహనాలను, ఐస్ బాక్సులను దర్తీ అభా జన్ జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ పథకం క్రింద 90 శాతం రాయితీతో 8 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా చేతుల మీదుగా పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ రాజా మాట్లాడుతూ వాహనాలు చేపల రవాణాకు, మార్కెటింగ్ కు సహాయపడతాయన్నారు. మహిళలు వ్యాపారంలో రాణించేందుకు వాహనాల కేటాయింపులో వారికే అధిక ప్రాధాన్యం ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లా మత్స్య శాఖ అధికారి వి.కృష్ణారావు సూచనల మేరకు మత్స్యశాఖ సహాయ సంచాలకులు లావణ్య, ఏలేశ్వరం మత్స్యశాఖ ఇన్స్పెక్టర్ బి.రాజేందర్ రావు ఆధ్వర్యంలో ఈ వాహనాల పంపిణీ ఏలేశ్వరం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మత్స్య సహాయకులు హేమంత్,పవన్ కుమార్ అచ్చిరాజు,నాయకులు పాల్గొన్నారు.



